పత్రికాప్రకటన కాకినాడ, 4.1.2021

ఈవియం యంత్రాల భద్రతకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ ప్రక్కన ఉన్న ఈవిఎం గొడౌన్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల కమీషన్ సూచనల కనుగుణంగా ప్రతి నెల నిర్వహించే ఈవియంల పరిశీలనలో భాగంగా ఆయన అధికారులతో కలిసి ఈ తనిఖీ జరిపారు. ఈవియంల రక్షణ, భద్రత కొరకు చేపట్టిన ఏర్పాట్లను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, ఎలక్షన్ విభాగం అధికారి యం.జగన్నాధం, కాకినాడ అర్బన్ తహశీల్దార్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ జారీ)